క్లుప్తంగా

మార్కెట్ చైర్మన్‌కు సత్కారం

కూసుమంచి: తెలంగాణా శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబును సత్కరించారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు రాంబాబు, గురుస్వాములు వెంకటేశ్వర్లు, లగ్గిశెటి వీరబాబు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రఘునాథపాలెం: మండలంలోని వేపకుంట్ల 11 కేవీ విద్యుత్ లైన్‌ఫీడర్ మరమ్మతుల దృష్ట్యా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రఘునాథపాలెం ఏడీ సంజయికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు వేపకుంట్ల ఫీడర్‌పై అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఏడీ విజ్ఞప్తి చేశారు.

వరద బాధితులకు ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: మున్నేరు వరద బాధితులకు గ్లోబల్ విశ్వకర్మ ఎన్నారై అసోసియేషన్ (అమెరికా) ఆదివారం ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ బ్రహ్మంగారి గుడి వద్ద ఉన్న సంఘం కార్యాలయంలో 70 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి వెయ్యి రూపాయల చొప్పున నగదు పంపిణీ చేశారు. విశ్వకర్మ ఆంధ్ర, తెలంగాణ సేవా సంస్థలైన వెస్కో ట్రస్ట్ విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్, శ్రీనివాసా నిలయం చారిటీస్ మద్దతుతో నిర్వహించారు. జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు, నగర విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గౌరోజు వసంతబాబు, విశ్వంలో విలీనం వ్యవస్థాపక అధ్యక్షుడు పెంటా శ్రీనివాసచారి, వెస్కో ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ బంగారు శ్రీనివాస్, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు వింజరపు గోవిందరావు, శ్రీనివాసా నిలయం చారిటీస్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసాచారి, సిద్ధాంతి రామడుగు నరసింహాచార్యులు పాల్గొన్నారు.

నృత్యంలో ప్రతిభ



ఖమ్మంఅర్బన్: ఏపీ రాష్ట్రంలోని జగ్గయ్యపేట మండలం వేదాద్రిలోని లక్ష్మీనృసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన నర్తనోత్సవంలో ఖమ్మంలోని మమత డెంటల్ కాలేజీ డీన్ డాక్టర్ జి.వెంకటేశ్వరరావు, డాక్టర్ అనిత దంపతుల కుమార్తె మాన్వి కూచిపూడి నృత్యంతో అలరించింది. మువ్వా గోపాల కల్చరల్ ఆర్ట్స్ ఆకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మాన్వి తన ప్రతిభ చాటుకొని సన్మానంతో పాటు, ప్రశంసాపత్రం అందుకుంది.

నగరంలో సినిమాలు

తిరుమల	దేవర పార్ట్ -1
వినోద	జనక అయితే గనక
సాయిరాం	విశ్వం
ఆదిత్య	రాధేకృష్ణ
శ్రీనివాస	వేట్టయన్ ద హంటర్
సినీ గెలాక్సీ	ఇద్దరు

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	44	బచ్చలికూర	3
వంకాయ	30		20
బెండకాయ	38	పాలకూర	3
పచ్చిమిర్చి	44		20
కాకర	44	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	54	తోటకూర	3
దొండ	32		20
పొట్లకాయ	60	గోంగూర	5
చిక్కుడు	70		20
గోరుచిక్కుడు	44	మెంతికూర	3
క్యాబేజీ	38		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	34		50
చామగడ్డ	58	పుదీన	1
క్యారెట్	64		25
క్యాప్సికం	80	-ఖమ్మం వ్యవసాయం	

పాలన.. పరేషాన్!



కామంచికల్ గ్రామ పంచాయతీ కార్యాలయం

గందరగోళంగా జీపీల పాలన

- పాలన ఒక చోట.. అభివృద్ధి, పర్యవేక్షణ మరోచోట
- ఎన్నికల జాబితా వెలువడినా స్పష్టత కరువు
- ఉన్నతాధికారుల ఆదేశాల కోసం ఎదురుచూపులు
- అయోమయంలో ప్రజానీకం

రఘునాథపాలెం: అభివృద్ధి పరంగా నేటి వరకు రఘునాథపాలెం మండలంలోనే కొనసాగుతున్న ఆ మూడు గ్రామ పంచాయతీల్లో పరిపాలన గందరగోళంగానే సాగుతుంది. గత ప్రభుత్వం హయాంలో కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు సమయాన ఖమ్మం జిల్లాలో ఏకైక మండలంగా రఘునాథపాలెం ఏర్పడింది. దీంతో పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలోని కామంచికల్, దారేడు, పడమటితండా పంచాయతీలను కొత్తగా ఏర్పాటైన రఘునాథపాలెం మండలంలో కలిపారు. తర్వాత జరిగిన గ్రామ పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికలను రఘునాథపాలెం కేంద్రంగానే సాగాయి. ఆనాటి నుంచి ఈ మూడు జీపీల పాలన రఘునాథపాలెం మండలంలో కొనసాగుతుండగా.. గత ప్రభుత్వం చివరి పాలన సమయంలో నాటి పాలేరు ఎమ్మెల్యే తమ నియోజకవర్గంలో గ్రామాలను తమకే కేటాయించాలని డిమాండ్ చేయడంతో ప్రభుత్వం ద్వారా జీఓ తీసుకొచ్చి తిరిగి యథావిధిగా రూరల్ మండలంలోకి ఆ గ్రామాలను విలీనం చేశారు.

పూర్తిగా విలీనం కాక..

జీఓ వచ్చిన తర్వాత రెవెన్యూ పరమైన పనులన్నీ ఖమ్మం రూరల్‌లో కొనసాగేలా అధికారులు చర్యలు చేపట్టారు. కొన్ని మాసాలు తర్వాత పోలీసు స్టేషన్ పరిధి కూడా రఘునాథపాలెం నుంచి ఖమ్మం రూరల్ మండలానికి బదలాయింపు చేశారు. కానీ మండల పరిషత్ పరంగా మాత్రం పాలక వర్గం పదవీ కాలం పూర్తయ్యే వరకూ రఘునాథపాలెంలోనే కొనసాగించాల్సి రావడంతో కొనసాగిస్తూ మండల పరిషత్ ద్వారా చేపట్టే పనులన్నీ అక్కడి నుంచే సాగిస్తున్నారు.

ఓటర్ల జాబితా వెలువడినా..

తాజాగా ఓటర్ల జాబితా వెలువడి ఆయా జీపీల నోటీస్ బోర్డులో పొందుపరిచారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీల పదవీ కాలం గత నెలలో పూర్తి కావడంతో వచ్చే ఎన్నికలు ఖమ్మం రూరల్ నుంచి సాగించాల్సి ఉంది. దీంతో ఓటర్ల జాబితాలు తదితర పనులు ఖమ్మం రూరల్ మండల పరిషత్ ద్వారా కొనసాగిస్తున్నారు. పరిపాలన పరంగా మాత్రం ఇంకా రఘునాథపాలెం నుంచి ఖమ్మం రూరల్‌కు బదిలీ కాకపోవడంతో ఆ మూడు జీపీల్లో పరిపాలన అంతా గందరగోళంగా తయారైంది.

అయోమయంలో అధికారులు..

రెవెన్యూ, పోలీస్ పనులన్నీ ఖమ్మం రూరల్, మండల పరిషత్ మాత్రం రఘునాథపాలెం నుంచి కొనసాగుతుండగా.. ఇప్పుడు ఎన్నికల ప్రక్రియ మళ్లీ రూరల్ మండలం నుంచి సాగించడం అనేది స్పష్టత లేకుండా పోయింది. దీంతో అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు అయోమయంతో ఉన్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ మూడు పంచాయతీలను ఖమ్మం రూరల్ మండలంలోకి పూర్తిస్థాయిలో బదిలీ చేస్తే పాలన సవ్యంగా సాగుంతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందిగా ఉంది..



గతంలో మా ఊరు ఖమ్మంరూరల్ మండలంలో ఉండేది. ఐదేళ్ల క్రితం రఘునాథపాలెం మండలంలో కలిపి మరలా ఏడాది క్రితం ఖమ్మంరూరల్‌కు మార్చారు. అయితే రెవెన్యూ, పోలీస్ శాఖలను ఖమ్మంరూరల్‌లో కొనసాగున్నా.. మండల పరిషత్ పనులు మాత్రం రఘునాథపాలెంలో కొనసాగుతుండడంతో తిరగలేక ఇబ్బంది పడుతున్నాం. మా బాధలను ఉన్నతాధికారులు గుర్తించాలి.

– మేకల రామారావు, కామంచికల్

చుట్టూ తిరగాల్సి వస్తుంది..



గతంలో మా ఊరు ఖమ్మంరూరల్ మండలంలో ఉండేది. గత ప్రభుత్వం హయాంలో రఘునాథపాలెం మండలంలోకి మార్చడంతో ఏమైనా పనులు చేయించుకోవాలంటే ఖమ్మం వెళ్లి, అక్కడ నుంచి రఘునాథపాలెం వెళ్లాల్సి వచ్చేది. దీంతో దూరాభారంతో పాటు చార్జీలు, సమయం వృథా అవుతున్నాయి. ఇకనైనా అన్ని కార్యకలాపాలు పూర్తిగా రూరల్‌లో కొనసాగేలా చూడాలి.

– బత్తిని సీతారాములు, దారేడు, మాజీ సర్పంచ్

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం



ఆ మూడు గ్రామ పంచాయతీల పాలన గందరగోళంగా ఉంది. పరిపాలన పనులు తామే పర్యవేక్షిస్తున్నాం. ఎన్నికలకు సంబంధించిన పనులు మాత్రం ఖమ్మం రూరల్ నుంచే సాగుతున్నాయి. పాలనపై ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది. మేము కూడా దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తాం.

– అశోక్, ఎంపీడీఓ, రఘునాథపాలెం

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న పుల్లయ్య

ఖమ్మం సహకారనగర్: చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల అసోసియేషన్ తెలంగాణ (టీజీపీఏటీ) జిల్లా అధ్యక్షుడు పరిశ పుల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని రోటరీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి సమస్యలు సత్వరం పరిష్కరించాలన్నారు. కార్పొరేటు ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, నాయకులు వెంకటేశ్వర్లు, శరత్ బాబు, కృష్ణకుమారి, పెదమళ్ల సత్యం, అబ్దుల్‌జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ అమలు పక్కన పెట్టడం సరికాదు



మాట్లాడుతున్న ఆనందరావు

ఖమ్మంరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ జీఓ అమలు విధానాన్ని పక్కన పెట్టడం సరికాదని, ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని ఎంఆర్‌పీఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వి.ఆనందరావు అన్నారు. ఆదివారం మండలంలోని కొండాపురంలో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే ఈజీఓను పక్కన పెట్టి ఉద్యోగ నియామకాలను చేపట్టారని, డీఎస్సీ నిర్వహించి ఎంపికైన వారికి నియామక పత్రాలను కూడా అందించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ ఉద్యోగ నియామకాల్లో ఇదే విధానాన్ని పాటిస్తూ ముందుకు వెళ్తే తగిన సమయంలో మాదిగలు తగిన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలంగాణా జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 25న ఖమ్మంలో జరిగే పర్యటనలో పాల్గొంటున్నారని, ఈపర్యటనలో అధిక సంఖ్యలో మాదిగలు తరలి వచ్చి జయప్రదం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కె.భద్రయ్య, లచ్చయ్య, వినోద్, వి.అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

ఖమ్మంరూరల్: కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకుల విధానాలను వ్యతిరేకించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి.మోహన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకులు అనుసరిస్తున్న విధానాలతో కార్మికులు కనీసం జీవనం కొనసాగించే పరిస్థితులు లేవని దీంతో వారు కడు దుర్భరంగా తమ బతుకులు వెళ్లదీస్తున్నారని తెలిపారు. ఉండటానికి ఇళ్లులేక కార్మికులు నానా అవస్థలు పడుతున్నారని, ఆటో కార్మికులు పెరిగిపోతున్న డీజిల్, పెట్రోల్ ధరలతో ఆటోలు నడిపే అవకాశంలేదని, పరిస్థితి ఇలాగే ఉంటే లక్షలమంది కార్మికుల కుటుంబాలు వీధినపడే ప్రమాదముందని పేర్కొన్నారు. లైసెన్స్ ఉన్న ప్రతీ ఆటో డ్రైవర్‌కు బ్యాంక్‌ల ద్వారా ప్రభుత్వమే నేరుగా రుణాలు ఇప్పించాలని, ,డిగ్రీలు, పీజీలు చదివిన నిరుద్యోగులు ఆటో నడుపుకుని ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. భవన నిర్మాణరంగంలో ఉన్న కార్మికులు ప్రమాదపుటంచుల్లో పనిచేస్తూ దినమొక యుగంగా కాలం గడుపుతున్నారని వారికి ఏళ్ల తరబడి రావాల్సిన పెండింగ్‌క్లెయిమ్‌లు నిధులు లేవనే సాకుతో ఇవ్వడంలేదని, ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని పేర్కొన్నారు.

మరింతగా సేవలందించాలి



మాట్లాడుతున్న రాఘవ రెడ్డి

ఖమ్మంగాంధీచౌక్: పేద ప్రజల అవసరాలు తీరే విధంగా, ఆయా వర్గాల అభ్యున్నతికి మరింతగా సేవలందించాలని లయన్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ డాక్టర్ ఆచవరపు రాఘవ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్‌లో ఉన్న లయన్స్ భవన్‌లో రీజినల్ చైర్మన్ డాక్టర్ డీపీసీ రావు అధ్యక్షతన క్లబ్ రీజనల్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో అతిపెద్దదైన ఎన్‌జీవో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ భవిష్యత్‌లో గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు మరింత చేరువకావాలని ఆకాంక్షించారు. ఇటీవల మున్నేరు వరద బాధితులకు రూ. 10 వేల అమెరికన్ డాలర్లతో సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో 12 లయన్స్ క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, జోన్ చైర్మన్లు, క్లబ్ ప్రతినిధులు నాగేశ్వరరావు, శ్యాం బాబు, మల్లిఖార్జున రావు, విశ్వేశ్వరరావు, లక్ష్మణమూర్తి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం



దంపతులను ఆశీర్వదిస్తున్న ఎంపీ, మాజీ ఎంపీ

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరంలో ఆదివారం జరిగిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మి దంపతుల కుమారుడు భార్గవ్–సాయి దంపతుల రిసెప్షన్ వేడుకల్లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా చైతన్యపరచాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గ్రామాలకు వెళ్లి మాలలను చైతన్య పరచాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం కోరారు. ఆదివారం దీనికి సంబంధించిన కరపత్రాలను ఖమ్మంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ... రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించి ఉమ్మడి దళితులు తమహక్కుల సాధన కోసం రిజర్వేషన్‌ల పెంపు కోసం పోరాడదామన్నారు. నగరంలోని 60 డివిజన్లలో కమిటీలు వేసి వారి ద్వారా కరపత్రాలు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. నగర అధ్యక్షుడు తురక నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, తొగర భాస్కర్, కందుల చిన్నప్ప, గాదరిబాబు, రాములు, సుదర్శన్, నరసింహారావు, కొప్పుల రాము, పంజా నర్సింహారావు, రామచందర్, పాగయోనా తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ పర్యటన

ఖమ్మంవన్‌టౌన్: ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సోమవారం నగరంలో పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి 11.20 వరకు ఖమ్మం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 11.30 గంటలకు ఖమ్మం రైల్వేస్టేషన్‌ను సందర్శించి, అభివృద్ధి పనులపై సమీక్ష చేయనున్నారు.

'మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ'



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: భారతదేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం మతల మధ్య చిచ్చుపెట్టి మతోన్మాదం పెంచి దేశాన్ని అల్లకల్లోలం చేయాలని చూస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం నగరంలోని రాపర్తినగర్‌వద్ద 58వ డివిజన్ పార్టీ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ తన సిద్ధాంతము ప్రకారం మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెడుతుందన్నారు. దేశంలో మతోన్మాదం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ లాయర్ గంగాధర్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.విక్రమ్, టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు వెంకన్న బాబు, రవీంద్ర, ముత్తయ్య, వీరబాబు, బీబీ, నాగేశ్వరరావు, హుస్సేన్, షఫీ, కోయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

24 గంటలు అందుబాటులోనే ఉంటా..



మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి 24 గంటలు తాము అందుబాటులోనే ఉంటామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద తండాలోని కేబీఆర్‌నగర్‌లో గత నెలలో వరదలతో నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ... పలు రకాల సమస్యలతో బాధపడుతూ నిత్యం ఎంతోమంది బాధితులు మంత్రి పొంగులేటి కార్యాలయ తలుపు తడుతున్నారని, వెంటనే న్యాయపరమైన సమస్యలన్నింటికీ తక్షణమే పరిష్కారం చూపించి పంపిస్తున్నామన్నారు. పాలేరు నియోజకవర్గం మంత్రికి సొంతిల్లులాంటిదని, ఇక్కడి ప్రజల సంక్షేమం బాధ్యత మంత్రి పొంగులేటి దేనని ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు. అనంతరం డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఉపాధ్యాయురాలిని సన్మానించారు. పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలు, ఇతర శుభ కార్యక్రమాల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాణోత్ కిషోర్‌నాయక్, ధరావత్ నారాయణ, బాణోత్ సాయి, అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులపై గ్రామసభ



గ్రామసభను నిర్వహిస్తున్న అధికారులు

కామేపల్లి: మండలంలోని జగన్నాథతండా జీపీ కార్యాలయంలో కార్యదర్శి విజయ అధ్యక్షతన ఆదివారం సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలో జరిగిన వివిధ పనులను సభలో డీఆర్పీ రాంబాబు పూర్తి స్థాయిలో చదివి వినిపించారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు తమ పరిశీలనలో గుర్తించిన అంశాలను సభలో వివరించారు. ఉపాధి కూలీలు చేసిన పనుల్లో పలు చోట్ల కొలతలు తేడా ఉన్నట్లు గుర్తించారు. ప్రతీ కూలీ పనికి హాజరైన సమయంలో పనికి ముందు, పని చేస్తూ, పని ముగిసిన తర్వాత ఫోటో తీయాల్సి ఉండగా పని చేస్తున్న ఒక ఫొటో మాత్రమే తీస్తున్నట్లు తెలిపారు. పని డిమాండ్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. సుమారు రూ.6 లక్షల మేర చేపట్టిన పనులకు సంబంధించిన రికార్డులను సామాజిక తనిఖీ బృందానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులు అప్పగించలేదన్నారు. ఇదిలా ఉండగా గ్రామంలో 165 మంది కూలీలు ఉండగా 12 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ శ్రీరాణి, సెక్రటరీ రవి, టీఏ బాషింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే గ్రూప్–1 పరీక్ష నిర్వహించాలి



మాట్లాడుతున్న రామకృష్ణ

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్రంలో జీఓ నంబర్ 55 ప్రకారమే గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని, కోర్టు కేసులు లేకుండా అభ్యర్థులందరి సమస్యలు పరిష్కరించి పకడ్బందీగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, నానబాల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీఓ 29ను రద్దు చేయాలని, అభ్యర్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం లాఠీ చార్జ్ చేయించడం అమానుషమన్నారు. ప్రశ్నిస్తున్న వారిపై లాఠీలతో దాడులు చేయకుండా సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దోజు శ్రావణ్, వంశీ, రాకేష్, ప్రతాప్, సునీల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నిరసన



నిరసన చేస్తున్న నాయకులు

నేలకొండపల్లి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని అసమర్థత ప్రభుత్వం అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య అన్నారు. మండల కేంద్రంలో రైతుభరోసా ఎగవేతపై ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారం కోసం ఇవ్వలేని హామీలను గుప్పించి, అధికారం రాగానే వాటిని విస్మరించారని అన్నారు. వర్షాకాలంలో ఇవ్వాల్సిన రైతు భరోసాను ఎగనామం పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ఇవ్వకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, నాయకులు వెన్నబోయిన శ్రీనివాసరావు, యాతాకుల భాస్కర్, మరికంటి రేణుబాబు, భూక్యా సుధాకర్, పాకనాటి గోపిరెడ్డి, కొండా కనకప్రసాద్, అజయ్, ఖాజామోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న కొమ్ము శ్రీను

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలులో ఈ నెల 27న జరిగే సీపీఎం మండల మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో గ్రూప్ మీటింగ్‌ల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ... ఈ సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, వెంకట్రావు, రేపాకుల వెంకన్న, సుధాకర్, దొడ్డ లింగస్వామి, దొండేటి నిర్మలరావు, కాంపాటి బాబురావు, చామకూరి వీరన్న, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు

అట్లతద్ది వేడుకలు



అట్లతద్ది వేడుకల్లో మహిళలు

కామేపల్లి: అట్లతద్ది పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అట్లతద్ది వేడుకల్లో పాల్గొన్న మహిళలు తెల్లవారుజామునే గౌరీదేవి పూజ నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. అనంతరం ఉయ్యాల ఊగి సందడి చేశారు.